PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తీ దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తీ దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శనివారం
THURSDAY
27.09.2025

కరీంనగర్
KARIMNAGAR
పేజీలు : 4
pages : 4
సంపుటి :1 ‖ సంచిక :27 ‖ ధర : 4.00

పంచమి

శనివారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-44. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి రాత్రి 12-36 వరకు. నక్షత్రం: విశాఖ ఉదయం 9-09 వరకు, తదుపరి అనురాధ, వర్జ్యం: పగలు 1-34 నుంచి పగలు 3-20 వరకు, రాహుకాలం: పగలు 3-25 నుంచి సాయంత్రం 5-02 వరకు.దుర్ముహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-12 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-50 వరకు.అమృతకాలం: రాత్రి 12-14 నుంచి రాత్రి 2-01 వరకు.

CIRCULATED AT: WARANGAL, HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA ADILABAD, NIZAMABAD, RANGAREDDY, MAHABUBNAGAR, MEDAK

WWW.MEKARTHI DINAPATRIKA.COM

# మూసి పరివాహక ప్రాంతాల్లో రెడ్ అలెర్ట్

మేకార్తీ దినపత్రిక హైదరాబాద్, సెప్టెంబర్ 26:
మూసీ పరివాహక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు అధికారులు. భారీ వర్షాలు కురుస్తుండటంతో జంట జలాశయాలకు భారీగా వరద పోటెత్తుతోంది. దీంతో 17 గేట్లు ఎత్తారు అధికారులు. ఈ సీజన్‌లో తొలిసారిగా 17 గేట్లను ఎత్తారు జలమండలి అధికారులు. ఫలితంగా నగరంలో మూసీ ప్రవాహం ఉగ్రరూపం దాల్చింది. జంట జలాశయాల నుంచి 13 వేల క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు అధికారులు. హిమాయత్ సాగర్ 6 గేట్లు ఎత్తి.. 6వేల క్యూసెక్కుల నీటిని మూసీలోకి విడుదల చేస్తున్నారు. అదే సమయంలో ఉస్మాన్ సాగర్ 11 గేట్లు ఎత్తి 8 వేల క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు. మూసీ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసీ, హైడ్రా అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

ప్రమాదకర స్థాయిలో మూసీ ఉధృతి..

ఇదిలాఉంటేమూసారంబాగ్ బ్రిడ్జి వద్ద వరద ఉధృతి ప్రమాదకర స్థాయిలో ఉంది. బ్రిడ్జి పైనుంచి వరద ప్రవహిస్తోంది.దీంతో మూసారాంబాగ్ బ్రిడ్జిప్‌పై రాకపోకలు నిలిపివేశారు అధికారులు.మూసీ వరద ఉధృతిఅంతకంతకూ పెరిగిపోతుం డటం తో.మూసారాంబాగ్ పరిసరప్రాంత ప్రజలను పోలీసులు ఖాళీ చేయిస్తున్నారు. మరో వైపు ఓల్డ్ సిటీలోని మూసీ పరివాహక ప్రాంతాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. జం



జలాశయాల గేట్లు ఎత్తడంతో జియాగూడ, పురానా పూల్, గోల్నాక,ముసారాంబాగ్ ప్రాంతాలు నీట మునిగాయి. జియా గూడ 100 ఫిట్ రోడ్, పురాణ పుల్,హైకోర్టు మార్గంలో రోడ్డుపైకి వరద వచ్చింది దీంతోవాహనాల రాకపోకలు నిలిచిపో యాయి.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసిన భూ నిర్వాసితులు



హైదరాబాద్:మేకార్తీ దినపత్రిక
నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని భూ నిర్వాసితులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన రైతుల సమస్యలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రైతులకు భూమితో భావోద్వేగ సంబంధం ఉంటుందని, ఆ బంధాన్ని గౌరవించాలని ఆయన అన్నారు. పార్టీ, ప్రభుత్వం కంటే ప్రజలే తనకు ముఖ్యమని, ప్రజల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ పనిచేస్తానని చెప్పారు.ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు వల్ల భూ నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు, రహదారి వెళ్లే దక్షిణ భాగంలోని నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో చర్చలు జరుపుతున్నట్లు కోమటిరెడ్డి తెలిపారు. ఈ సమస్యపై చాలా మంది ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, అధికార పార్టీలో ఉన్నప్పటికీ తాను ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడ తానని ఆయన స్పష్టం చేశారు.పదవి కిరీటం కాదని, అది ఒక బాధ్యత అని,ధర్మం, న్యాయం వైపు తాను ఎప్పుడూ ఉంటానని ఆయన అన్నారు.మున గోడు నియోజకవ ర్గంలోసగం భాగం ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పరిధిలోకి వస్తుందని కోమటిరెడ్డి తెలిపారు.రహదారి అలైన్‌మెంట్ మార్పు విషయంలో రైతులకు సరైన వివరణ ఇచ్చి,వారిని ఒప్పించి నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతిపక్షాలు తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని, కానీ తాము ప్రజల కోసం నిజాయితీగా పనిచేస్తామని ఆయన అన్నారు. ఆర్ఆర్ఆర్ వెళ్లే నియోజకవర్గాల ఎమ్మెల్యేలంతా కలిసి ముఖ్యమంత్రితో ఈ విషయమై చర్చిస్తామని కోమటిరెడ్డి హామీ ఇచ్చారు.

## సొంత ఇంటి ఆడబిడ్డను గోస పెడుతున్నారు



హైదరాబాద్, సెప్టెంబరు 26 మేకార్తీ దినపత్రిక :
మహిళలతో పెట్టుకున్న వారు ఎవరూ బాగుపడరని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఇవాళగాంధీ భవన్‌లో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. సొంత ఇంటి ఆడబిడ్డను గోస పెడుతున్నారని కేటీఆర్‌కు ఇది తగునా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేపడుతున్న మహిళా సంక్షేమ కార్యక్రమాల్లో మహిళా కాంగ్రెస్ భాగస్వామ్యం కానుందని ఉద్ఘాటించారు. మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తామని చెప్పుకొచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాదని మహిళలను బస్సు ఓనర్లను చేశామని ఉద్ఘాటించారు. అభయహస్తం నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం కాజేసిందని మంత్రి సీతక్క ఆరోపించారు.రవీంద్ర భారతిలో బతుకమ్మ సంబరాలు.మరోవైపు. రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం రవీంద్రభారతిలో పువ్వుల బతుకమ్మ పాటను ఆవిష్కరించారు. తెలంగాణ పర్యాటక సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పువ్వుల బతుకమ్మ పాటను సంస్థ నిర్వాహకులు రూపొందించారు. సింగర్స్ గడ్డం సంతోష్, శ్రీనిధి పువ్వుల బతుకమ్మ పాటను ఆలపించగా.. నయని పావని నటించింది. ఈ సందర్భంగా సింగర్స్, నాయని పావనీని మంత్రి సీతక్క, కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరా శోభన్ సన్మానించారు

## దసరారోజున వైన్‌షాపులు బంద్..!





హైదరాబాద్, సెప్టెంబర్ 26:
తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద పండుగ దసరా.. ఈ పర్వదినాన రెండు రాష్ట్రాల ప్రజలుఫుల్ జోష్‌లో ఉంటారు. బంధు మిత్రులందరినీతమ ఇళ్లకు ఆహ్వానించి సంతోషంగా దసరాను జరుపుకుంటారు. దసరా రోజున ముక్కా, సుక్కతో ఫుల్ ఖుషీ అవుతారు.అయితే, ఈసారి మాత్రం ఆ పరిస్థితి కనిపించేలా లేదు. ఎందుకంటే.. దసరా పండుగ అక్టోబర్ 2వ తేదీన వచ్చింది.అక్టోబర్ 2 గాంధీ జయంతి. దీంతో ఆ రోజున మద్యం అమ్మకాలు పూర్తిగా నిషేధంఇదే విషయాన్ని తెలియజేస్తూ ఇప్పటికే చాలా వైన్స్ షాపుల వద్ద దసరా రోజున వైన్ షాప్స్ బంద్ అంటూ ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. సోషల్ మీడియాలోనూ ఈ అంశంపై రీల్స్ మీద రీల్స్ చేస్తున్నారు నెటిజన్లు. మరోవైపు.. అసలే దసరా.. అక్టోబర్ 2న మందు బంద్ అనడంతో.. మద్యం ప్రియులు వైన్ షాపుల వద్దకు పరుగెత్తుకెళ్తున్నారు. ముందే స్టాక్ తీసుకెళ్తున్నారు.

## కేసీఆర్ చేసిన అభివృద్ధే నన్ను గెలిపిస్తుంది



హైదరాబాద్ సెప్టెంబరు 26 మేకార్తీ దినపత్రిక :
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత (%మీఘ్స్తుత్అ ాబఅత్స్తు%)ను గులాబీ బాస్ కేసీఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాగంటి సునీత ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎవరైనా టికెట్ ఆశించవచ్చని... కానీ తనమీద నమ్మకంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. కేసీఆర్ చేసిన అభివృద్ధే తనను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాను ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికల్లో పోటీ చేయాల్సి వస్తోందని ఎప్పుడూ అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు మాగంటి సునీత.
తన భర్త మాగంటి గోపీనాథ్ పోటీ చేసినప్పుడు బ్యాగ్రౌండ్ వర్క్ చేశానే తప్పా... బయటకు రాలేదని చెప్పుకొచ్చారు. తన భర్త గోపీనాథ్ మరణాన్ని ఇప్పటికీ జూబ్లీహిల్స్ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలకు గోపీనాథ్ పెద్ద కొడుకుగా ఎప్పుడూ అందుబాటులో ఉండేవారని స్పష్టం చేశారు. పార్టీలో అందర్నీ కలుపుతూ ముందుకు వెళ్తానని వెల్లడించారు. బీఆర్ఎస్ నాయకత్వం మద్దతుతోనే ఇక్కడి వరకూ వచ్చానని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను తన భర్త గోపీనాథ్ పటిష్టంగా తయారు చేశారని మాగంటి సునీత పేర్కొన్నారు.


## జలాశయాలకు భారీ వరద అప్రమత్తమైన అధికారులు



హైదరాబాద్:మేకార్తీ దినపత్రిక
హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాల గేట్లను ఎత్తివేశారు. రెండు జలాశయాలకు సంబంధించి 4 గేట్ల చొప్పున తెరిచారు. మూసీకి వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతూ ఉండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజల్ని అధికారు లు అప్రమత్తం చేశారు.
ఒడు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో నిన్న సాయంత్రం నుంచి వర్షం ఎడతెరపి లేకుండా కురుస్తోంది. శుక్రవారం ఉదయం 6 గంటల ప్రాంతం నుంచి 8 గంటల వరకు భారీ వర్షం కురిసింది. ఓ గంట తర్వాత మళ్లీ భారీ వర్షం పడింది. భారీ వర్షాల నేపథ్యంలో జన జీవనం అస్తవ్యస్తం అయింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి రోడ్లన్నీ నదులను తలపించాయి. అంతేకాదు.. జంట జలాశయాలు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లకు భారీ వరద నీరు వచ్చి చేరింది.
దీంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాల గేట్లను ఎత్తివేశారు. రెండు జలాశయాలకు సంబంధించి 4 గేట్ల చొప్పున తెరిచారు. మూసీకి వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతూ ఉండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజల్ని అధికారులు అప్రమత్తం చేశారు. నేడు, రేపు హైదరాబాద్ నగరంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అలర్ట్ చేశారు.నగరంలో వరదలు వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ టీమ్స్ హై అలర్ట్‌లో ఉండాలని ఆదేశించారు. ఇక, తెలంగాణలోని ములుగు, కరీంనగర్, వికారాబాద్, నిర్మల్, భూపాలపల్లి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జగిత్యాల, మహబూ బాబాద్, నిజామాబాద్, వరంగల్, సిరిసిల్లా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎమ్‌డీ వెల్లడించింది.

## పార్టీని నాశనం చేసేందుకు బీర్ల ఐలయ్య కుట్ర





హైదరాబాద్, సెప్టెంబర్:
తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరో సారి రచ్చకెక్కాయి. ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్యపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేల్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీని నాశనం చేసేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. మదర్ డెయిరీ ఎన్నికల్లో కొందరు బీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకుంటున్నారని బీర్ల ఐలయ్యను పరోక్షంగా విమర్శించారు. మీ బంధుత్వం కోసం కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టకండంటూ బీర్ల ఐలయ్యకు ఈ సందర్భంగా ఆయన సూచించారు.
మదర్ డెయిరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడితే మాత్రం.. నాయకులు, కార్యకర్తలు తగిన విధంగా బుద్ధి చెబుతారంటూ బీర్ల ఐలయ్యను మందుల సామేల్ తీవ్రంగా హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి.. రాజకీయ వ్యభిచారం చేస్తే మంచిదంటూ ప్రభుత్వ వీప్ ఐలయ్యకు ఎమ్మెల్యే మందుల సామేల్ సూచించారు. సెప్టెంబర్ 27వ తేదీన ఎన్నికలు జరగనున్న మూడు డైరెక్టర్ల స్థానాల్లో రెండు చోట్ల కాంగ్రెస్ మద్దతుదారులు, ఒక చోట బీఆర్ఎస్ మద్దతుదారులను గెలిపించుకునేలా ఇరు పార్టీ ఒప్పందం కుదుర్చుకున్నాయనే ప్రచారం సాగుతోంది. బద్ధ శత్రువులుగా ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య కుదిరిన ఈ ఒప్పందం ప్రస్తుతం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మదర్ డైయిరీ పాలకవర్గం డైరెక్టర్ల స్థానాలకు ఈ నెల 27న పోలింగ్ జరగనుంది. అదే రోజు ఓట్ల లెక్కింపు జరిపి విజేతలను ప్రకటించనున్నారు.

## వర్షాలపై సీఎం సమీక్ష



మేకార్తి దినపత్రిక,హైదరాబాద్ (సెప్టెంబర్ 26) :
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ మహానగరంతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ క్రమంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్త కుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.అన్ని విభాగాల అధికారులు అప్రమ త్తంగా ఉండాలని..అలాగే నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాల ని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు.హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని..ఆ దిశగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలంటూ సీఎస్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. అందులోభాగం ఉద్యోగులకు ఈ రోజు.. అంటే శుక్రవారం సాఫ్ట్ వేరు నిపుణులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలంటూ ఐటీ కంపెనీలను ఇప్పటికే సూచించింది. అలాగే వివిధ ప్రాంతాల్లోని రహదారులపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

## హైదరాబాద్‌కు 2కొత్త వందే భారత్ రైళ్లు



హైదరాబాద్:మేకార్తీ దినపత్రిక
తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ప్రయాణించే ప్రయాణికులకు గుడ్ న్యూస్. ఎందుకంటే రైల్వే శాఖ ఈ మార్గంలో రెండు కొత్త వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టాలని నిర్ణయించిందిదీంతో ఈ ప్రాంతాల్లో రైలు ప్రయాణం మరింత ఈజీగా మారబోతుంది. ఒక రైలు హైదరాబాద్ నుంచి పూణేకు, మరొకటి సికింద్రాబాద్ నుంచి నాందేడ్‌కు నడుస్తుంది. ఈ కొత్త రైళ్లు ప్రయాణ సమయాన్ని రెండు నుంచి మూడు గంటల వరకు తగ్గించనున్నాయి.ఈ రెండు కొత్త రైళ్లు తెలంగాణ, మహారాష్ట్రల మధ్య ప్రయాణ సౌలభ్యాన్ని మరింత మెరుగుపరచనున్నాయి.సికింద్రాబాద్-పూణే శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌ను వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌తో భర్తీ చేయాలని రైల్వే ఆలోచిస్తోంది. శతాబ్ది ఎక్స్‌ప్రెస్ ప్రస్తుతం ఎనిమిదిన్నర గంటల్లోఈ దూరాన్ని పూర్తి చేస్తుంది. ఈ రైలు వారంలో ఆరు రోజులునడుస్తుంది. తక్కువ స్టాప్‌లతో, రెండు ఏసీ ఎగ్జిక్యూటివ్ క్లాస్ కోచ్‌లు, తొమ్మిది ఏసీ చైర్ కార్లు, రెండు ఈఓజీ కోచ్‌లతో ఉంటుంది.ఈనిర్ణయంసికింద్రాబాద్-విశాఖ పట్నం, సికింద్రాబాద్-తిరుపతి, కాచిగూడ-యశ్వంత్‌పూర్ రూట్లలో ఇప్పటికే నడుస్తున్న వందేభారత్ రైళ్ల భారీ ఆదరణ నేపథ్యంలో తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు కొత్త రైళ్లతో సౌత్ సెంట్రల్ రైల్వే మొత్తం ఏడు వందే భారత్ సర్వీసులను నడుపుతుంది. ఇదిఈస్వదేశీసెమీ-హైస్పీడ్ రైళ్లను అత్యధిక ంగా నడిపే జోన్లలో ఒకటిగా నిలుస్తుం ది.అంతేకాక, సికింద్రాబాద్-ముజఫర్‌పూర్అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ కూడా ఒక నెలలోపు ప్రారంభమవుతుంది.ఇదినగరం నుంచిమరోలాంగ్-డిస్టెన్స్‌ట్రైన్ అవుతుందని అధికారు లుచెబు తున్నా రు.వందే భారత్‌రైళ్లుఆధునిక సౌకర్యాల తో, వేగవంతమైనప్రయాణ సమయంతోప్రయాణికులకు మెరుగైనఅనుభవాన్ని అందిస్తాయిఈరైళ్లుస్వదేశీ సాంకేతికతతోనిర్మితమైభారతంల్వేలో ప్రయాణఅనుభవాన్నిఅందిస్తున్నాయి. హైదరాబాద్,సికింద్రాబాదనుంచి పారంభమైతే ప్రయాణికులకుమరింతసౌలభ్యం లభిస్తుంది.

మేకార్తి దినపత్రిక PRGI NO: TGTEL/25/A2356
27- 09 -2025 శనివారం
WWW.MEKARTI DINAPATRIKA.COM

# పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి

**జిల్లా ప్రజలకు,పోలీస్ కుటుంబ సభ్యులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు**

**జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు**

**తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు**



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ సిరిసిల్ల ప్రతినిధి

జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆట పాటలు,కోలాటాల మధ్య బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.ఈయొక్క కార్యక్రమానికి జిల్లా ఎస్పీ హాజరై వేడుకలను ప్రారంభించారు

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగ అని ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా, కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయి అని అన్నారు.ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణ లో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని మరియు తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయి తెలిపారు. పోలీసు వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని అన్నారు.

ఈసందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సాంప్రదాయ ఉత్సాహాన్ని పంచుకున్నారు.మహిళా పోలీస్ సిబ్బంది అందరూ రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకను జరిపారు.అలాగే అందంగా,సాంప్రదాయ శైలిలో బతుకమ్మలను రూపొందించిన వారికి ప్రత్యేక బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు.

ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి,శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి,ఏ. ఓ పద్మ,ఎస్.ఐ లు ,సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## వైభవంగా బతుకమ్మ సంబురాలు

**ప్రారంభించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ఆడిపాడిన మహిళా అధికారులు, సిబ్బంది**

మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ సంబురాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మహిళా ఉద్యోగులు, సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను సిద్ధం చేశారు.

ఈ సందర్భంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ప్రారంభించగా, బతుకమ్మ పాటలకు మహిళా అధికారులు, సిబ్బంది ఆడిపాడారు. అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు కలెక్టర్ తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డీవై ఎస్ఓ రాందాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు అఫ్జల్ బేగం, సౌజన్య, లత, భారతి, రవీందర్ రెడ్డి, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పిచ్చి చెట్లు ఎరివేత




మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ 26

చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.

చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి. మధు ఆధ్వర్యంలో నాగిరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలోని పిచ్చి మరియు కలుపు చెట్లను సమూలంగా ఏరివేసి భూమిని చదును చేశారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ .జ్యోతి పంచాయతీ సెక్రెటరీ రాధా కిషన్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కనకయ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేశారు.

## బాగా డబ్బున్న విట్టల్ అనే హిందూ



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి

ఉగ్రవాద మతం గురించి తెలియక ఉగ్రవాద జాతి కటింగ్ షాప్ కి వెళ్లగా, విట్ఠల్ మెడలో ఉన్న 6తులాల బంగారు చైన్ మీద కన్నేసిన వసీం అనే ఉగ్రవాది, విట్ఠల్ గడ్డం చేస్తూ,చేస్తూ పీక కోసేశాడు. అతని శవాన్ని ఒక సంచిలో వేసి డ్రైనేజీలో పడేశాడు. అయినా హిందువులు ఉగ్రవాద జాతి దగ్గరికే వెళ్ళాలి ఇలా పీకలు, మెడలు కోయించుకోవాలి. ఎందుకంటే అన్ని మతాలు సమానం, అందరూ ఒక్కటే, ఖాన్ గ్రేస్ చెప్పినట్టు ఈ దేశం మీద ఉగ్రవాద జాతికే ప్రథమ హక్కు ఉంది. గాంధీజీ చెప్పినట్టు వాళ్లు ఏమి చేసినా కానీ శాంతియుతంగా ఒక పీక కొస్తే ఇంకో పీక చూపించాలి. 75ఏళ్ళ నుండి ఇది హిందువులు బాగా మనసులోకి ఎక్కించుకున్నారు. ఇంకా ఎలా మారుతారు సర్వనాశనం అవుతున్నా! మారరు, మారలేరు, మారబోరు.

## నా నియోజకవర్గానికి 100 కోట్లు కావాలని వరల్డ్ బ్యాంక్‌కు లేఖ రాసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గం పూర్తిగా దెబ్బతిందని, ప్రకృతి విపత్తు పరిహారం కింద రూ.100 కోట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు డిమాండ్ సొంత ప్రభుత్వం మీద నమ్మకం లేక ఎమ్మెల్యే మదన్ మోహన్ వరల్డ్ బ్యాంక్‌కు లేఖ రాశాడా అని విమర్శలు ఇది కూడా సొంత ప్రభుత్వంపై ఒక రకమైన తిరుగుబాటులా ఉందంటూ నెటిజన్ల కామెంట్స్ కొసమెరుపు ఏమిటంటే వరల్డ్ బ్యాంక్ ప్రభుత్వాల నుండి వినతులు తీసుకుంటుందే తప్ప ఇలా ప్రజా ప్రతినిధుల నుండి వినతులు తీసుకోదు విదేశాల్లో చదువుకున్నా అని బిల్డప్ ఇచ్చే సదరు ఎమ్మెల్యేకు కనీసం ఈమాత్రం అవగాహన లేకపోవడం విడ్డూరం



# సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న రాష్ట్ర నాయకులు

మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ 26

చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.

బి.ఆర్.ఎస్. రాష్ట్ర నాయకులు ఉల్లెంగల ఏకానందం చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో ఇటీవల మరణించిన పోరండ్ల కృష్ణమూర్తి కుటుంబానికి 5000 ల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.. ఆకునూరు గ్రామంలో ఏ కుటుంబానికి ఆపద వచ్చిన అండగా నిలబడి తన వంతు సాయం అందిస్తూనే ఉంటాడు, ఇప్పటి వరకు దాదాపుగా లక్ష రూపాయల వరకు ఆపదలో ఉన్నవారికి అందించారు..ఈ సందర్భంగా కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు ఉల్లెంగల ఏకానందం కి ధన్యవాదాలు తెలిపారు, కార్యక్రమంలో గోనెపల్లి మహేష్, మీనుగు హరీష్ తదితరులు పాల్గొన్నారు..



# దుర్గ మాతను దర్శించుకొని

## అన్న ప్రసాదం స్వీకరించిన బిఆర్ఎస్ నాయకులు



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ముస్తాబాద్

మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గా మాతను దర్శించుకొని, అన్న ప్రసాదం స్వీకరించిన సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి శివకేశవ ఆలయాల చైర్మన్ మిడిదొడ్డి శరయ్య , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెవుల మల్లేష్ తాళ్ల రాజు కోడె శ్రీనివాస్ బండి ఎల్లం తదితరులు.

# ఘనంగా కుంకుమార్చన, మహా అన్నదానం



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ 26

చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.

శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 5వ రోజు శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ మహా మాయ దేవి ఆలయంలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం చేర్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కుంకుమార్చన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం చేర్యాల పట్టణ అధ్యక్షులు మేర్గోజు సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి రాళ్లబండి భాస్కర్, కోశాధికారి కాసుల భాస్కర్, గౌరవాధ్యక్షులు పోలోజు శ్రీహరి, రాళ్లబండి నాగరాజు తోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ 26

జనగామ ప్రతినిధి కర్రోళ్ల నవజీవన్.

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి అదేశాల మేరకు జనగామ ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ అద్యక్షతన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించిన కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు ప్రస్థుత కాంగ్రెస్ పార్టీ జనగామజిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అదేశాల మేరకు జనగామజిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పరివేక్షణ (దిశ )కమిటీ మెంబర్ బక్క శ్రీనివాస్ జ్యోతిప్రజ్వలన కార్యక్రమములో పాల్గోని వీరానారి చిత్రపటానికి పూల మాల వేసి వారి జీవితాన్ని కొనియాడి వారిని ఆదర్శవంతం గా తీసుకొని జీవించాలని సూచిస్తు ప్రసంగించడము జరిగినది.



## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 3వ మహాసభకు

## విశిష్ట అతిథిగా తొండ రవి

మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి

కందుకూరు వేదికగా జరుగుతున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 3వ మహాసభకు విశిష్ట అతిథిగా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి, రవి తొండ చారిటబుల్ ట్రస్ట్ (ఛైర్మన్ %డ% వ్యవస్థాపకులు) తొండ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఆధునిక సమాజంలో చాలా ప్రాచుర్యంలో ఉన్న పదం జర్నలిజం. ఇది కూడా ఒక వృత్తికి సంబంధించినదైన దీని చుట్టూ ఒక సామాజిక బాధ్యత ఉండడంతో సమాజంలో గౌరవనీయ వృత్తిగా కొనసాగుతుంది. జర్నలిజం అనే పదానికి వ్యవహారంలో చాలా అర్థాలు ఉన్నాయి. జరిగిన, జరుగుతున్న సంఘటనలను, ఆలోచనలను ప్రజలకు సులభంగా అర్థం అయ్యేలా వేగవంతంగా తెలియచేయడమే జర్నలిజం. జర్నలిజం అనే పదం జర్నల్ అనే శబ్ధం నుంచి వచ్చింది. జర్నల్ అంటే ఏరోజు జరిగిన సంఘటనలను అదే రోజు ఒక చోట రాసే పుస్తకం అని అర్థం ఎప్పటినుంచో వుంది. ఎప్పటికప్పుడు సంభవించే సంఘటనల వివరాలను వార్తలుగా రూపొందించడం, రాయడం ప్రజలకు శ్రేయోదాయకం. జర్నలిస్ట్ సోదరులకు ప్రభుత్వం గౌరవ వేతనం అందించి, వారికి నివాస స్థలాలు కేటాయించాలని అన్నారు.

## ఎంపీ నిధులతో బోర్ మోటారు మంజూరు చేసిన బండి సంజయ్

మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల గూడెం గ్రామంలోని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం సహాయక శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధులతో
గూడెం గ్రామంలోని డబుల్ బెడ్ రూం ల వద్ద నీటి ఎద్దడిని గురించి బోర్ మోటారు మంజూరు చేశారు ఇట్టి బోర్వెల్ ను మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యం లో కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి
మాజీ సర్పంచ్ సరిత శ్రీనివాస్ రావు బీజేపీ మండల కోశాధికారి జిల్లెల్ల మల్లేశం, శక్తి కేంద్రం బెదుర ప్రశాంత్, బూత్ అధ్యక్షులు అజయ్ రాజు నరేష్ ,కుమార్ ,అనిల్ మాజీ ఉప సర్పంచ్ శాడా శ్రీనివాస్,మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య మాజీ ఏఎంసి డైరెక్టర్ అంజనరావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు బీజేపీ నాయకులు కుంట రవి మరియు గ్రామ శాఖ కస్తూరి నరేష్



బొప్ప విష్ణు , కస్తూరీ కార్తీక్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం



**లబ్ధిదారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ఎల్లారెడ్డిపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని**

**క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

మేకర్తి దినపత్రిక సెప్టెంబర్ ఎల్లారెడ్డిపేట్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు నాలుగు విడతల్లో ఆర్థిక సహాయం లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో పడుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన కోనేటి రాజవ్వ, శ్రీరామోజు భాగ్యలక్ష్మి, సిరిసిల్ల మంజుల, గోషిక తార, దోమల లత, రాచర్ల గుండారం గ్రామంలో బోయిని మణెవ్వ, గరిగే శ్రీలత, సిద్దాల అఖిలకు చెందిన ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ దశకు చేరుకోగా, కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు.మీ బ్యాంక్ ఖాతాల్లో ఎన్ని డబ్బులు జమ అయ్యాయి అని" వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. అర్హులైన వారందరూ త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. సీసీ రోడ్డు వేయాలి ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గుండారం – రాచర్ల తిమ్మాపూర్ దారిలో రహదారి కొంతమేరకు తాత్కాలికంగా దెబ్బతినడంతో సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఎంపీడీఓ సత్తయ్యను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, హౌసింగ్ పీడీ శంకర్, తహసీల్దార్ సుజాత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐడీఓసీలో జిమ్ ప్రారంభించిన కలెక్టర్

మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ సిరిసిల్ల ప్రతినిధి

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన జిమ్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ప్రారంభించారు.ఐడీఓసీలోని మొదటి అంతస్తులో జిమ్ ను ఏర్పాటు చేయగా, కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం పలువురు ఉద్యోగులతో సరదాగా టేబుల్ టెన్నిస్ ను కలెక్టర్ ఆడారు. అన్ని జిమ్ పరికరాలను పరిశీలించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్,డీవైఎస్ఓ రాందాస్, ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మద్యం షాపులకు దరఖాస్తుల స్వీకరణ షురూ



### జిల్లాలో మొత్తం 48 దుకాణాలు

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ సిరిసిల్ల ప్రతినిధి

జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న 48 మద్యం షాపులకు శుక్రవారం నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయిందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఈ మేరకు గెజిట్ విడుదల చేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వెయిటింగ్ హాల్ లో దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

అక్టోబర్ 18 చివరి తేదీ.

ఈ నెల 26వ తేదీన టెండర్ అప్లికేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా, వచ్చే నెల(అక్టోబర్) 18వ తేదీ ఆఖరి గడువుగా ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. వచ్చే నెల 23వ తేదీన దుకాణాల లైసెన్స్ కేటాయించేందుకు డ్రా తీయనున్నారని పేర్కొన్నారు. డిసెంబర్ 01వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగను న్నాయని కలెక్టర్ తెలిపారు.

## నిజాలు తెలుసుకుందాం మిత్రులందరికీ వందనం



జీవితంలో దారి ఎలా ఉన్నా దాటగాలనన్న ధైర్యం ఉండాలి పరిస్థితులు ఎలా ఉన్నా పడిపోవద్దుఅన్న పట్టుదల నీలో ఉండాలి ఈ రోజు
నీది కాకపోవచ్చు రేపు నాదే అన్న నమ్మకం నీలో ఉండాలి మన నమ్మకం మనల్ని ఎప్పుడూ మోసం చెయ్యదు ఎందుకంటే ఆ నమ్మకమే మనకు బలంనీకు ఎంత బలగంఉన్నా మనం బాధల్లో ఉన్నప్పుడు అండగా నిలిచిన వాళ్లే అసలైన బంధువులు అందరూ బాగుండాలి అందులో మీరు మీ కుటుంబ సభ్యులు మరీ బాగుండాలి.

మనం సంతోషంగా జీవించాలంటే వెయ్యి దారులు ప్రశాంతంగా జీవించాలంటే మాత్రం మూడేదారులు ఉన్నాయి వచ్చేది వస్తుందిపోయేది పోతుందిజరిగేది జరుగుతుంది ఇలా అనేసుకుంటే చాలు మనసుతేలిక పడిపోతుంది నియమిత ఆహారం ప్రశాంతమైన మనసు సానుకూలమైన ఆలోచనఇవి ఉంటే చాలు ఏ వైద్యుడు అవసరం లేదు .

అవసరాన్ని బట్టి మాట్లాడేవాళ్లు ఆపదను బట్టి దగ్గరే వాళ్ళు తమ పరిస్థితిని బట్టి చుట్టరికంకల్పుకునే వాళ్ళు ఎప్పటికీ మనకు పనికిరారు కడుపు కాలిన వాడికి మెతుకు విలువ తెలుస్తుంది కష్టాలుదాటొచ్చిన వాడికే బతుకు విలువ తెలుస్తుంది ధనం ఎప్పటికీ చెడ్డది కాదు అది అందరి వద్ద ఒకేలాఉంటుంది కాకుంటే దానిని ఉపయోగించుకునే మనిషిమాత్రం అవసరానికి తగ్గట్టుగా రంగులు మారుస్తుంటాడు.

గొంగళి పురుగును అసహ్యించుకున్న వాళ్లంతా సీతాకోకచిలుకగా మారిన తర్వాత దానిని వర్ణించడానికి మాటలు వెతుకుతారు మన జీవితంకూడా అంతే కష్టాల్లోఉన్నప్పుడు పలకరించనివారు సైతం గొప్ప వాళ్ల మైతే వెతుక్కుని వచ్చి మరీ పొగుడుతారు.

## పేరెంట్స్ మరియు అధ్యాపకుల సమావేశం

మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ 26
చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.
చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ మరియు అధ్యాపకుల సమావేశం కు ప్రిన్సిపాల్ ఎన్.జ్యోతి అధ్యక్షత నిర్వహించడం జరిగినది .
ఈ సందర్భంగా విద్యార్థుల అకాడమిక్ మరియు నాన్ అకాడమిక్ అంశాలను చర్చించడం జరిగింది. పిల్లలకు సంబంధించిన ప్రోగ్రెస్ కార్డులను పేరెంట్స్ కు అందించడం జరిగింది.
విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం పలు సలహాలు, సూచనలను పేరెంట్స్ నుండి స్వీకరించడం జరిగింది. సమావేశం అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు శాలువాతో ప్రిన్సిపాల్ ఎన్ జ్యోతి మరియు అధ్యాపకులు కలిసి సన్మానించడం జరిగినది.
ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు పేరెంట్స్, విద్యార్థులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.






PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Pri- ted at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com